# కష్టానికి దక్కిన సత్కారం

- నియామక పత్రం అందజేసిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క
- చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ భావజాలాలతో అడుగులు..
- ఎన్ఎస్‌యూఐ నేత నుంచి ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా ఎదిగిన ప్రస్థానం
- పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర..
- ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా అల్లాడి నరసింహారావు



శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)

**ఉగ్గుపాల ప్రాయం నుంచి కాంగ్రెస్ జెండాపై అమితమైన ప్రేమ పెంచుకుని.. ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి.. పార్టీ ఎదుగుదలకు శక్తి వంఛన లేకుండా కృషి చేస్తూ... ఎన్ఎస్‌యూఐ విద్యార్థి ఉద్యమ నేత నుంచి ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా ఎదిగిన ఆయన ప్రస్థానం అనిర్వచనీయమనే చెప్పాలి. తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ... నమ్ముకున్న పార్టీ కష్టాల్లో ఉన్నప్పటికీ.. మొక్కవోని ధైర్యంతో పార్టీ ఎదుగుదలకు ముందడుగు వేశాడు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సూచనలు సలహాలు పాటిస్తూ.. కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య ఆదేశాలు అనుసరిస్తూ.. టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. ఇన్నేండ్ల తన కష్టానికి తగిన గుర్తింపుగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకీ ఆయన ఎవరనేగా.. మీ సందేహం..!! భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్‌గా పనిచేసిన స్వర్గీయ అల్లాడి రంగయ్య చిన్న కుమారుడు అల్లాడి నరసింహారావు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్‌గా పనిచేసిన స్వర్గీయ అల్లాడి రంగయ్య చిన్న కుమారుడు అల్లాడి నరసింహారావుకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా సీఎల్పీ నేత భట్టి నియామక పత్రం అందజేశారు. కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య సూచన మేరకు టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవనంలో ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా కొత్తగూడెం జిల్లా అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. అల్లాడి నరసింహారావు మధ్యతరగతి కుటుంబ నేపథ్యం. చిన్ననాటి నుండి కాంగ్రెస్ భావజాలాలు కలిగి ఉన్నత పాఠశాల నందు ఎన్ఎస్‌యుఐ తరుపున పోటీ చేసి ఎస్‌పిఎల్‌గా గెలుపొంది, ఇంటర్, డిగ్రీ విద్యను కొత్తగూడెంలో చదువుతూ ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యాక్టివ్‌గా పాల్గొంటూ కాకర్ల వేణుగోపాల స్వామి గుడి పునర్నిర్మాణంలో తన వంతు కృషి చేశాడు. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పనిచేస్తూ అప్పటి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి మెప్పు పొందిన కాంగ్రెస్ వాది అని చెప్పవచ్చు.

ఈ సందర్భంగా అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ గత ఐదు, ఆరు దశాబ్దాల నుండి కాకర్ల గ్రామంలో అల్లాడి రంగయ్య కుటుంబం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, పార్టీ నియమాలకు కట్టుబడి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పని చేసిందని, అల్లాడి రంగయ్య, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు సన్నిహితంగా ఉంటూ వారితో పాటు పనిచేసి జిల్లాలో మంచి పేరు తెచ్చుకున్న జిల్లా నాయకుడిగా కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితులు. తండ్రి అడుగుజాడలలో తన ప్రయాణమని, ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని అనేక సేవలందిస్తున్న నాకు జిల్లా అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నియమించడం పట్ల సంతోషంగా ఉందని, తన పై పార్టీ నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను నా శక్తి వంచన మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు జేబి శౌరి, పినపాక నియోజకవర్గ ఎండీఎం కోఆర్డినేటర్ మోత్కూరు ధర్మారావు, సీనియర్ నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, జిల్లా ఎన్ఎస్ఐ నాయకులు అజ్మీర సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



---

### నేటి నుంచి కామధేను ఎస్టేట్స్

## 'బీఎన్ఐ గోనాట్ 2023'

హైదరాబాద్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)

బిజినెస్ నెట్‌వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) హైదరాబాద్ రీజియన్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో 'కామధేను ఎస్టేట్స్ బీఎన్ఐ గోనాట్ 2023' ను హైదరాబాద్‌లోని హైటెక్స్ లో నిర్వహించను న్నట్లు బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తెలిపారు. బంజారాహిల్స్ లోని హబ్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజనా షా మాట్లాడుతూ ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బిజినెస్ నెట్‌వర్కింగ్, బిజినెస్ రిఫరల్ ఆర్గనైజేషన్ అన్నారు. 79 దేశాలలో 3.13 లక్షల మంది సభ్యులు బీఎన్ఐలో కలరన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఈవెంట్ నిర్వహిస్తోందన్నారు. ఇది నాలుగో ఎడిషన్ అన్నారు. విజ్ఞానం, నెట్‌వర్కింగ్ తాలూకా అద్వితీయ సంగమమని తెలిపారు. భారతదేశం, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామికవేత్తలను సుసంపన్నం చేయడం, కనెక్ట్ చేయడం దీని లక్ష్యమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో ఎంఎస్ఎంఈ విభాగానికి చెందిన వారు విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తారన్నారు.



---




## మహమ్మద్ నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)

సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ పరిసర ప్రాంత ప్రజలకు శుక్రవారం ఉదయం 9.00 గంటలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జీకే.ఓ.సి పి.ఓ శ్రీ రమేష్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లో సింగరేణి రుద్రంపూర్ హాస్పిటల్ డాక్టర్ జేతు రామ్, స్టాఫ్ నర్స్ సీమ, వారి బృందం వారిచే మెడికల్ కాంప్‌కు హాజరుయిన 67 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి జీకే.ఓ.సి పి.ఓ శ్రీ రమేష్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సీనియర్ పి.ఓ. ఎం.శ్రావణ్ కుమార్, ఫిట్ సెక్రటరీ సిహెచ్.నాగరాజు, ఎంపీటీసీ, మల్లికార్జున్, సర్పంచ్ పి.సుజాత, ఉపసర్పంచ్ పి.ప్రవంతి, సెక్రటరీ ఎం.జ్యోతి, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండ..


# కాంగ్రెస్ జెండా..

- నిరుపేదలకు సంక్షేమ పథకాలు హస్తం గుర్తుకే సాధ్యం
- బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలను ఇంటికి పంపుదాం
- సామాన్య ప్రజలు బాగుండాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి రావాలి
- భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలు కూడా ముందుకు రావాలి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- శ్రీనగర్ పంచాయతీలో గడప గడపకు కాంగ్రెస్
- ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించిన నాయకులు

**శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)**

పేదలకు అండ.. కాంగ్రెస్ జెండానే అని, నిరుపేదలకు సంక్షేమ పథకాలు హస్తం గుర్తుకే సాధ్యమని, బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలను ఇంటికి పంపుదామని, సామాన్య ప్రజలు బాగుండాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి రావాలని, భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలు కూడా ముందుకు రావాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో శ్రీనగర్ పంచాయతీలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్ రావ్, తూము చౌదరి కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. సామాన్య ప్రజలు బాగుండాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేలా ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ సిలిండర్ రేట్లు 200 రూపాయలు తగ్గించడం జరిగిందని ఇది ఎన్నికల డ్రామా అన్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 4 వేలు పెన్షన్లు, పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, అర్హులందరికీ రేషన్ కార్డులు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, చదువుకుంటున్న 18 సంవత్సరాల బాలికలకు ఉచిత స్కూటీ, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లోని అంశాలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద బాబు, గుర్రం వెంకటేశ్వర్లు, వరప్రసాద్, పూణెం శ్రీనివాస్, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, తాండ్ర నాగబాబు,సుందర్లాల్ కోరి, సురేషు, నాగేశ్వరరావు, నాగరాజు, ఓదెలు, శేఖర్, దుర్గా రాశి సతీష్, పండు, నిరంజన్ రెడ్డి,దేవరగట్ల ప్రసాద్, నరసింహారెడ్డి రెడ్డి, భద్రం, రవి, నరేష్, కుమార్, ఉదయ్ కుమార్, మహిళా నాయకురాళ్ళు, కవిత, సరోజినీ, నాగమ్మ, మహిళా కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.












## బిజెపి కార్వాన్ అసెంబ్లీ అభ్యర్థిగా గూడబోయిన శివరత్నం దరఖాస్తు

**హైదరాబాద్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)**

బిజెపి కార్వాన్ అసెంబ్లీ అభ్యర్థిగా గూడబోయిన శివరత్నంకి టికెట్ ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కార్వాన్ అసెంబ్లీ అభ్యర్థి కొరకు శనివారం వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల గోవర్ధన్, కార్వాన్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దోస్తుల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు, గాండ్ల నిరంజన్ బాబు, అవిశెట్టి శ్యాంసుందర్, ఆర్కే భగవాన్, నాస నర్సింగ్ రావు, సుదర్శన్, ప్రవీణ్ కుమార్, కార్వాన్ డివిజన్ యువమోర్చా అధ్యక్షులు మామిడి శివ, ప్రదేశ్ యువజన సంఘం అధ్యక్షులు సుధాకర్, గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి వేణు బాబు, బాధ రాజ్ కుమార్, ఇంకా అనేక మంది కార్యకర్తలు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.



# రైతాంగాన్ని మోసం చేయడంలో ప్రభుత్వాలు పోటీ

- బీమా పేరుతో కార్పోరేట్లకు రూ.57 వేల కోట్లు దోచిపెట్టిన కేంద్రం
- వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని రక్షించేందుకు ఢిల్లీ తరహా ఉద్యమం నిర్మిద్దాం
- ఎస్ కే ఎం సదస్సులో రైతు సంఘాల రాష్ట్ర నేతలు

**శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)**

దేశ రైతాంగాన్ని మోసం చేయడంలో పిఎం మోడీ, రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడంలో సిఎం కేసీఆర్ పోటీ పడుతున్నారని, ఇలాంటి రైతు వ్యతిరేకులను గద్దె దించితేనే రైతాంగానికి న్యాయం జరుగుతుందని, వ్యవసాయరంగం పరిరక్షించబడుతుందని తెలంగాణ రైతు సంఘా రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు శుక్రవారం శేషగిరిభవన్లో జిల్లా స్థాయి రైతు సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిధులుగా హాజరైన నేతలు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయరంగం బతకాలంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించేందుకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో ఆదానీ, అంబానీ లాంటి కుబేరులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలకు పూనుకుందన్నారు. సబ్సీడీలలో భారీగా కోతలు విదిస్తూ భవిష్యత్తులో పూర్తిగా ఈ సబ్సీడీలను ఎత్తివేసి రైతులను నట్టేట ముంచి కార్పోరేట్ శక్తుల ఊతం ఇస్తున్నారన్నారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మోసానికి పాల్పడుతుండగా అదేబాటలో మోడీ సైతం ఎకరాకు ఆరువేల రూపాయలంటూ రైతులను మభ్యపెట్టి మరోసారి గద్దెనెక్కే కుట్రలు చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతుబంధు పథకాలు కేవలం భూస్వాముల ఖజానాను నింపేందుకే ఉపయోగపడుతున్నా




యని, సన్న, చిన్నకారు రైతులకు, కౌలు రైతులకు ఈ పథకాలు మేలు చేయడం లేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన సఫర్ భీమా యోజన పథకం భీమా సంస్థలకు దోచిపెట్టేందు కేనని, భీమా పేరుతో 57వేల కోట్లు ఈ భీమా సంస్థలకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు సంబవించినప్పుడు ఆదుకునేందుకు ఎటువంటి భీమా సౌకర్యం లేదని, రైతు రుణాల మాఫీకి సంబందించి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, ఏఐపికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వెంకన్న, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగిన 385 రోజులపాటు సాగిన ఉద్యమం చారిత్రాత్మకమని, ఈ ఉద్యమంతో నూతన సాగుచట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన మోడీ దొడ్డిదారిన అమలు చేసే కుట్రలకు తెరలేపారని, మోడీ మోసపూరిత చర్యలను నిరసిస్తూ ఢిల్లీ ఉద్యమ తరహాలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రైతును రాజును చేసేందుకు జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలుచేస్తామని ప్రగల్భాలు పలికిన మోడీ గద్దెనెక్కిందే తడవుగా సిపారసులను అముల చేయకుండా రైతాంగంపై యుద్ధం ప్రకటించాడని అన్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా రైతులు, జర్నలిస్టుల హత్యకు కారకులయ్యారని ఆయన్ను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 3 దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 23 నుంచి మూడు రోజులపాటు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు రైతాంగం సన్నద్ధం కావాలని, అందుకు విపక్ష రైతు సంఘాలు భాద్యత తీసుకొని రైతులను ఉద్యమాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘాల జిల్లా నాయకులు చంద్ర నరేంద్రకుమార్, అన్నవరపు సత్యనారాయణ, కల్లూరి కిషోర్, కందగట్ల సురేందర్, బానోతు ఊక్లానాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కె.సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, ఎల్.విశ్వనాథం, యలమంచి వంశీకృష్ణ, సలిగంటి శ్రీనివాస్, ముద్దా బిక్షం, బుర్రా వెంకన్న, వి.కోటేశ్వర్రావు, బట్టు ప్రసాద్, రేసు ఎల్లయ్య, ఏజే రమేష్, వీసంశెట్టి పూర్ణచందర్రావు, ఉప్పరబోయిన రమ్మూర్తి, కె.రత్నకుమారి, పద్మజ, రేపాకుల శ్రీనివాస్, అమర్లపూడి రాము, కొక్కెరపాటి పుల్లయ్య, కున్సోతు ధర్మ, వూకంటి రవికుమార్, దొడ్డ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# కారుణ్య నియామకాలకు ముఖాముఖి

**శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కార్పొరేట్ పరిధిలోని సెంట్రల్ వర్క్ షాప్, ఎక్స్ప్లోరేషన్, మెయిన్ వర్క్ షాప్ మరియు సెంట్రల్ స్టోర్స్లలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్/మరణించిన వారి కారుణ్య నియమక ఉద్యోగం కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు/వారసులకు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.బసవయ్య ఆదేశాల మేరకు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ క్యాంటీన్ నందు డిఎం(పర్సనల్) ధన్పాల్ శ్రీనివాస్ ముఖా ముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న 5 మంది ఉద్యోగులకు/ వారసులను ఆయా డిపార్ట్మెంట్లకు సంబందించిన అధికారుల / ఉద్యోగుల, సాక్షుల సమక్షములో ముఖాముఖి నిర్వహించి వారసుల వివరాలను నమోదు చేశారు. ఈ సంధర్భముగా డిఎం (పర్సనల్) ధన్పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖా ముఖి నిర్వహించిన తరువాత వైధ్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందచేస్తామని తెలిపారు. ఈ ముఖాముఖిలో



ఉద్యోగం పొందే వారసులకు ఉద్యోగంలో చేరిన తరువాత ఎటువంటి నాగలు చేయకుండా క్రమ శిక్షణతో కష్టపడి పని చేస్తూ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఇంటర్నల్ పరీక్షలలో అర్హత సాధించి ఉన్నత స్థాయిలకు చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డిఎం (పర్సనల్) ధన్పాల్ శ్రీనివాస్తో పాటు డిజిఎం(ఈ అండ్ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎం.రమేష్ బాబు, డిజిఎం(ఈ అండ్ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ సెంట్రల్ స్టోర్స్ కే.బాల భాస్కర్రావు, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, ఎస్ఈ(ఈ అండ్ ఎం) సెంట్రల్ ఆటో వర్క్షాప్ రామ శేషయ్య, ప్రింటింగ్ ప్రెస్ ఎస్ఈ(ఈ అండ్ ఎం) టి.ఆర్.ప్రసన్న రాజు, జూనియర్ ఆసిస్టంట్ సాయి స్వప్నిల్, సంబంధిత డిపార్ట్మెంట్ల ఉద్యోగులు, కారుణ్య నియమక ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు/వారసులు పాల్గొన్నారు.



## తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా చొప్పరి క్రాంతి

**శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి ముదిరాజ్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా కొత్తగూడెంకు చెందిన చొప్పరి క్రాంతికి భాధ్యతలు అప్పగించారు. కులాన్ని, జాతిని ఐక్యం చేస్తూ జిల్లా కమిటీలను రాష్ట్ర అనుబంధ విభాగాలను నిర్మాణం చేయడం ద్వారా ముదిరాజులను చైతన్యం చేసి ముదిరాజుల అభ్యున్నతికి, పురోగతికి సంక్షేమానికి, విద్యకి, ఉద్యోగాలకి, ఉపాధికి, సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో పురోగాభివృద్ధికి కృషి చేస్తానని తనపై నమ్మకంతో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పిన మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ కి ధన్యవాదాలు తెలిపారు.

# కష్టానికి మరోసారి సత్కారం..

- కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షునిగా సకినాల
- రెండుసార్లు ఏకగ్రీవంగా ప్రకటించిన జిల్లా అధ్యక్షులు
- శాలువా కప్పి ఘనంగా సత్కరించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి
- సకినాలకు ఆత్మీయులు, అభిమానుల అభినందనల వెల్లువ



శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)

**రాజకీయాల్లో ఆయన కడిగిన ముత్యం లాంటోడు. కాంగ్రెస్ పార్టీకి ఆయన ఒక నిబద్దత కలిగిన నాయకుడు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఆయన పడిన కష్టం అంతా ఇంతా కాదు. అందుకే ఆయన సేవలు గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోమారు లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షునిగా రెండోసారి నియమించి ఆయనకు తగిన సత్కారం చేసింది. ఇంతకీ ఆయన ఎవరో కాదు...!! లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్లకు చెందిన సకినాల వెంకటేశ్వరరావు.**



ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ ప్రెసిడెంట్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్ని మండల కమిటీలను నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షునిగా సకినాల వెంకటేశ్వర్లును నియమిస్తూ నియమాక పత్రాన్ని అందజేశారు. దీనిలో భాగంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నూతనంగా ఎన్నికైన టౌన్/మండల అధ్యక్షులను బోకే ఇచ్చి సన్మానం చేశారు. అనంతరం సకినాల మాట్లాడుతూ... తమ మీద నమ్మకంతో తమకు అద్యక్షులుగా బాధ్యతలు ఇచ్చిన టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డికి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరికి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తమకు ఇచ్చిన బాధ్యతను సక్రమముగా నిర్వహిస్తామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా కానీ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. సభ్యత్వాలు నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించి 45వేల సభ్యత్వాలు చేయడంలో విపరీతంగా కష్టపడి పని చేశామని, తమ కష్టానికి ప్రతి ఫలం అధ్యక్ష పదవులు వచ్చాయని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, అనుబంధ సంఘాలు లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, బీసీ సెల్ నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, భాను, ఫైజుద్దిన్, పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జెరినా, సాగర్, సాయి, పవన్, ఆదర్ష్ తదితరులు పాల్గొన్నారు.

**సకినాలని సత్కరించిన ఏలూరి..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం నూతనంగా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా సకినాల వెంకటేశ్వరావు ఎన్నికైన సందర్భంగా వారిని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, లక్ష్మీదేవిపల్లి మండల బీసీ సెల్ నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ నాయకులు గడ్డిగుట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌ది నయవంచక పాలన

- నిరసన తెలియజేస్తే విధుల నుంచి తొలగిస్తారా..!?
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- హెూంగార్డ్ రవీందర్ ఆత్మకు శాంతి చేకూరాలని బీఎస్పీ కొవ్వొత్తుల ర్యాలీ




శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నయవంచక పాలన సాగిస్తుందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. హెూంగార్డ్ రవీందర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బీఎస్పి ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ నుంచి ప్రారంభమై పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా స్థానిక అమరవీరుల స్తూపం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో జీతం డబ్బుల కోసమని వెళ్లిన హెూంగార్డ్ రవీందర్ మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. సంపన్న రాష్ట్రమని చెప్పుకునే తెలంగాణలో హెూంగార్డులకు సైతం సకాలంలో జీతాలు చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనను సాగించింది మొదలు ఈ తొమ్మిదేళ్ల కాలంలో కళ్ళబొల్లి కబుర్లు చెప్తూ,నయవంచన మాటున పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు.జీతం రాలేదనే కారణంతో హైదరాబాదులో ఒక హెూంగార్డ్ ఆత్మహత్య చేసుకోవడం అనేది రాష్ట్ర దౌర్భాగ్యస్థితికి నిదర్శనమని,కెసీఆర్ నియంత పాలనకు పరాకాష్ట అని అన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం,దగా చేస్తూ బీఆర్ఎస్ పాలన సాగిస్తుందని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపుతప్పినప్పుడు వాటిని పరిరక్షించేందుకు హెూంగార్డులు సైతం రేయింబవళు కష్టపడుతుంటారని అన్నారు. వారికి సైతం న్యాయం చేయలేని ఈ ప్రభుత్వం ఉంటే ఏంటి...? గంగలో కలిస్తే ఏంటి...? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా ప్రభుత్వం తేరుకొని హెూంగార్డుల జీవితాలపై భరోసా కల్పించే విధంగా స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెూంగార్డ్ రవీందర్ కుటుంబానికి యాభై లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా రవీందర్ మృతికి నిరసనగా ధర్నాలు, ఆందోళనలు,దీక్షలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, కవిత, కౌశల్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన అధ్యక్షులకు ఎడవల్లి సత్కారం

శామ్, సెప్టెంబర్08(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం డిసిసి అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొడెం విరయ్య నిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన పట్టణ/మండల కాంగ్రెస్ కమిటీనీ విడుదల చేశారు. దానిలో భాగంగా కొత్తగూడెం పట్టణ అధ్యక్షులుగా బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులుగా నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులుగా అంతోటి పాల్, పాల్వంచ మండల అధ్యక్షులుగా కొండం వెంకన్న గౌడ్ నియమితులైనారు. నూతన అధ్యక్షులను టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ బోకే ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్యా,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్,అనుబంధ సంఘాలు లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,బీసీ సెల్ నాయకులు పాంచాల నాగభూషణం,జక్కుల శ్రీనివాస్,భాను,ఫైజుద్దిన్,పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జెరినా,సాగర్,సాయి,పవన్, ఆదర్ష్,తదితరులు పాల్గొన్నారు.